మనం
వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం

గురువారం, సెప్టెంబర్ 21, 2023 పేజీలు :



## రైతులకు కంటికి రెప్పలా
# కాపాడుకుంటున్న కేసీఆర్





పరకాల, సెప్టెంబర్ 20, మనం న్యూస్ : పరకాల వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి, ఎమ్మెల్యేలు చల్లా, గండ్ర, జెడ్పీ ఛైర్ పర్సన్ జ్యోతి పాల్గొన్నారు. రైతులను కంటికి రెప్పల కాపాడుకుంటున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి అన్నారు. బుధవారం పరకాల వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సందర్భంగా -మిగతా 2లో

# ప్రతి ఇంటి తలుపు తట్టిండు

- వారి అవసరమేముంది వారికి ఏ విదంగా చేయుతనందిచాలని అడిగి తెలుసుకున్నాడు
- నిరుపేదలకు అండగా ఉంటానని హామీ ఇచ్చిండు
- అర్హులైన వారికి గృహలక్ష్మీ దళిత బంధు, డబల్ బెడ్ రూమ్ ఇస్తానని మాట ఇచ్చిండు





వరంగల్, సెప్టెంబర్ 20, మనం ప్రతినిధి : పేద ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వారికి తోడ్పాటు అందించాలనే దృఢ సంకల్పంతో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రజల వద్దకే పాలన యంత్రాంగాన్ని తీసుకొనిపోయి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఆ సమస్యలకు తక్షణ పరిష్కారం దిశగా చూపుతూ నిలువ నీడలేని నిరుపేదలకు, ఇంటి నిండా సమస్యలతో కుమిలిపోతున్న ఆడపడుచులకు, ఆర్థికంగా లేక గూడు చక్కబెట్టుకోలేని అన్నలకు తాను తోడ్పాటును అందించాలనే సంకల్పంతో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వర్తించడం జరుగుతుంది అందులో భాగంగా 37 వ డివిజన్ లో మూడవ రోజు దళితవాడలో కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, అన్ని శాఖల అధికారులతో -మిగతా 2లో

## పారిశుధ్య సిబ్బంది
# ఆరోగ్య పరిరక్షణకు కృషి

- నగర మేయర్ గుండు సుధారాణి
- కమిషనర్ తో కలిసి హెల్త్ క్యాంప్ ప్రారంభం
- క్యాన్సర్ పరీక్షల నిర్వహణకు ప్రత్యేక శిబిరం ఏర్పాటు







జిడబ్ల్యూఎంసీ, సెప్టెంబర్ 20, మనం న్యూస్ : పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. "సఫాయి మిత్ర సురక్ష షేహర్ " కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికుల భద్రత, శ్రేయస్సు" కోసం బల్దియా ఆధ్వర్యంలో బుధవారం ప్రతిమ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ వారి సహకారంతో బల్దియా ప్రధాన కార్యాలయం లోని ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరం (హెల్త్ క్యాంప్) ను మేయర్ కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ హెల్త్ క్యాంపులో భాగంగా క్యాన్సర్ స్క్రీనింగ్, ఎండోస్కోపీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని సిబ్బంది ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడానికి ప్రతిమ హాస్పిటల్ వారి సహకారాన్ని తీసుకోవడం జరుగుతుందని, కార్పొరేషన్ లో పనిచేస్తున్న సానిటేషన్ సిబ్బంది కి మాస్టర్ చెకప్ కోసం ఆరోగ్య కార్డులు అందజేయాలని ప్రతిమ హాస్పిటల్ వారిని కోరడం జరిగిందని, హాస్పిటల్ యాజమాన్యం డిస్కౌంట్ ద్వారా మున్సిపల్ సిబ్బందికి కార్డులను అందజేస్తే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మంత్రివర్యులు కేటీఆర్ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ కోసం అనేక చర్యలు తీసుకుంటున్నారని, శానిటేషన్ సిబ్బంది కి కార్పొరేషన్ ద్వారా హెల్త్, సానిటేషన్ కిట్లను అందజేయడం జరుగుతుందని, క్షేత్ర స్థాయి లో సేవలు అందించే సిబ్బందికి క్రమం తప్పకుండా పరీక్షలు అవసరం అని, శానిటేషన్ విభాగంలో మహిళ కార్మికులదే సింహభాగం అని అన్నారు. ఇంటి పనులతో పాటు శానిటేషన్ విధులు నిర్వహిస్తారని వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా క్యాన్సర్ పరీక్షల తోపాటు ఇతర పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నా మని మేయర్ అన్నారు.

కమిషనర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ శానిటేషన్ విభాగంలో మహిళ సిబ్బంది పెద్ద సంఖ్యలో విధులు నిర్వహిస్తున్నారని, వారి ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా క్యాన్సర్, గాస్ట్రో పరీక్షల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, డయాగ్నోసిస్ తోపాటు మందులు కూడా అందజేయడం జరుగుతుందని, ఆరోగ్య శ్రీ ద్వారా అందించాల్సిన వైద్య సౌకర్యాలు అందేలా చూస్తామని, ఉద్యోగులతో -మిగతా 2లో

# రైతులకు కంటికి రెప్పలా కాపాడుకుంటున్న కేసీఆర్



**మొదటి పేజీ తరువాయి...** చైర్మన్, వైస్ చైర్మన్ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. మార్కెట్ కు వచ్చే రైతులకు అండగా నిలవాలని కోరారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలిపారు. వ్యవసాయ రంగానికే సీఎం కేసీఆర్ ప్రాధాన్యం ఇచ్చారని, అందులో భాగంగానే రై తన్న సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. దేశ ప్రజలకు, రైతులకు అండగా ఉండేందుకే బీఆర్ఎస్‌ను ఏర్పాటు చేశామన్నారు. దేశ ప్రజలు కేసీఆర్‌ను కావాలనుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మార్కెట్, సొసైటీ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబంధు కన్వీనర్లు, సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు కృషి

**మొదటి పేజీ తరువాయి...** పాటు వారి కుటుంబసభ్యులు కుడా ఆరోగ్యంగా ఉండాలన్నదే బల్దియా ప్రధాన ఉద్దేశ్యం అని, హెల్త్ కార్డ్ లు అందజేయడానికి ప్రతిమ హాస్పిటల్ యాజమాన్యం ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఉద్యోగులకు ఆరోగ్య భద్రత ఉన్నపుడు మాత్రమే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని ఈ సందర్భంగా కమీషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్, అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, సీఎంహెచ్ఓ డా రాజేష్, సెక్రెటరీ విజయ లక్ష్మి, బయలజిస్ట్ మాధవ రెడ్డి, హెచ్ఓ రమేష్, ఎస్ఐ శ్యామ్ రాజ్ తోపాటు ఆసుపత్రి డైరెక్టర్లు డా అవినాష్ తిప్పని, డా రాహుల్ నారాయణ్, క్లినికల్ ఆంకాలజీస్ట్ డా సుచిత్ర తిప్పని, హేడ్ అండ్ నెక్ సర్జరీ ఆంకాలజీస్ట్ డా అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి ద్వారా ఉజ్వల భవిష్యత్తు

**- కలెక్టర్ ప్రావీణ్య**



**వరంగల్, సెప్టెంబర్ 19, మనం న్యూస్ :** ఎన్‌సిసి ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం క్యాంప్ కమాండెంట్ కల్నల్ అజయ్ నంద కందూరి సమక్షంలో పిటిసి మామునూరులో 500 మంది ఎన్‌సిసి క్యాడెట్లు ఫైరింగ్ లో, డ్రిల్ లో, వివిధ రంగాలలో జరిగిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్సిసి అనేది చాలా క్రమశిక్షణతో కూడుకున్న సంస్థ అని, ఇష్టపడి చదవాలని అన్నారు. ఇందులో ఏ సర్టిఫికెట్, బి సర్టిఫికెట్, సి సర్టిఫికెట్ పొందడం వలన ఉజ్వల భవిష్యత్తు, మంచి ఉద్యోగాలలో స్థిరపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ కమాండర్ కల్నల్ సచిన్ నిమ్బాల్కర్ వీర చక్ర, పిటిసి ప్రిన్సిపల్ పూజ ఐపీఎస్, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, క్యాంప్ అడ్జంటెంట్ లెఫ్టినెంట్ విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీలత, ఓంకార్, బాల రెడ్డి, వాసు, భవాని, జిసిఐ గాయత్రి, సుబేదార్ మేజర్ సువాస్ కదం, నారాయణరెడ్డి, శ్రీనివాస్, సతీష్ గౌడ, కవిత, పుల్లి బాయ్, కుమారస్వామి 500 మంది ఎన్‌సిసి క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు. ఈ పది రోజుల క్యాంపులో ఫైర్ ఫైటింగ్, సైబర్ క్రైమ్, ట్రాఫిక్ అవేర్నెస్, యోగ ఇట్టి కార్యక్రమాలకు నిష్ణాతులను తీసుకువచ్చి పిల్లలతోపాటు సమాజంలో జరిగే విషయాల గురించి తెలిపారు.

# ప్రతి ఇంటి తలుపు తట్టిండు





**మొదటి పేజీ తరువాయి...** పర్యటిస్తున్న ఎమ్మెల్యే నరేందర్ ప్రతి గడపకు వెళ్లి వారి ఇంట్లోని పరిస్థితులు చూస్తూ వాళ్ల ఆర్థిక పరిస్థితులను, వారి కాలనీ సమస్యలను తానే స్వయంగా చూసి అక్కడికక్కడే పలు సమస్యలను పరిష్కరిస్తూ, ఓ నిరుపేద బిడ్డగా నిరుపేదల కష్టం తెలిసిన వ్యక్తిగా నిరుపేద నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే వారి ఎదుగుదల, వారు ఆర్థిక అభివృద్ధి చెంది ఒక మంచి జీవనం అందించినప్పుడే తనకు ఆత్మ సంతృప్తినిస్తుందని అలుపెరుగక కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో ప్రతి కాలనీ సందర్శించి వారి సమస్యలను పరిష్కరిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం దళితవాడలో పర్యటించిన ఎమ్మెల్యే కు పలువురు నీటి సమస్య అధికంగా ఉందని తెలపడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బుధవారం తన వ్యక్తిగతంగా బోరు వేయించడం జరిగింది. డివిజన్ లో కలియతిరుగుతున్న ఎమ్మెల్యేకు అత్యధికంగా గృహలక్ష్మీ కొరకు ప్రజలు తమ వినతులను అందించారు. డ్రైనేజ్, రోడ్లు, ఇండ్లపైకి ఉన్న విద్యుత్తు తీగలు, ఒరిగిన కరెంట్ స్థంబాల సమస్యలను గురించి ఎమ్మెల్యేకు తెలపగా అధికారులకు తెలిపి వెంటనే సమస్యలను పరిష్కరించాలని చెప్పారు.

సిసి రోడ్లు డ్రైనేజ్ కి దళిత వాడకు 70 లక్షలు కేటాయించడం జరిగిందని అన్ని త్వరిగతిన పూర్తి అవుతాయని ఎన్నికల లోపు కాలనీని కనీవినీ ఎరుగని రీతిలో మారుస్తానని హామీ ఇచ్చారు. కాలనిలలో తిరుగుతున్న ఎమ్మెల్యేకు పూర్తి అంగవైకల్యం కలిగిన వ్యక్తి, అండగా ఉండాల్సిన భర్తకు గాయలయ్యి మంచాన పడి చేయూత కోసం ఎదురుచూస్తున్న ఓ మహిళను చూసి చలించిన ఎమ్మెల్యే వారికి దళిత బంధు అందిస్తామని హామీ ఇచ్చి వారికి ప్రభుత్వం నుండి అండగా ఉంటామని తెలిపారు.

ఇన్నేండ్లు తమ గోసను పట్టించుకున్న నాధుడు లేరని తమ సమస్యల పరిష్కారానికి గతపాలకుల చుట్టూ ఎన్నుకున్న ఎమ్మెల్యేల చుట్టూ తిరిగితిరిగి అలసిపోయామని కానీ నేడు ఎమ్మెల్యేనే మా ఇంటికి వచ్చి మా అపతిసంపతి తెలుసుకొని మా బాధలు అడిగి మా ఇండ్లను, మా గోసను చూసి మాకు చేయుతనందిస్తామని తెలిపి తమకు భరోసా కల్పించిన మొదటి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అని వారు సంతోషం వ్యక్తం చేస్తూ సంబురపడ్డారు.

# కాంగ్రెస్ పార్టీ కృషి వలనే మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు

**- అవినీతి ఆపితే ఆరు గ్యాలరీ స్కీములను సులువుగా అమలు చేయవచ్చు**

**- రాష్ట్రంలో మహిళపై పెరుగుతున్న అరాచకాలు**

**- కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ ప్రభుత్వం రెగ్యులర్ చేయాలి**

**ఏఐసీసీ సభ్యులు మంథని శాసనసభ్యులు శ్రీధర్ బాబు**



**భూపాలపల్లి, సెప్టెంబర్ 20, మనం ప్రతినిధి :** లోక సభలో ప్రవేశపెట్టిన మహిళ రిజర్వేషన్ బిల్లు చట్ట సవరణ కాంగ్రెస్ పార్టీ కృషి వలనే సాధ్యమైందని మంథని శాసనసభ్యులు దుద్దుల శ్రీధర్ బాబు అన్నారు. ఆయన బుధవారం భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎన్నో ఏళ్లుగా కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ కృషివలనే ఈరోజు బిజెపి ప్రభుత్వం చట్టసభల్లో మహిళాకు రిజర్వేషన్ అమలు చేసిందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నటికీ మహిళలకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించే విధంగా పాటుపడుతుందని ఆయన అన్నారు.

**అవినీతిని అరికడితే ఆరు గ్యారెంటీ స్కీములు అమలు చేయవచ్చు ..**

రాష్ట్రంలో ఉన్నటువంటి అవినీతిని అరికడితే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు స్కీమ్లను సులువుగా అమలు చేయవచ్చునని శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్రంలో అవినీతి తీవ్రంగా పెరిగిపోయిందని ఆవినీతిని అరికట్టేందుకు మంత్రులు ఎవరు సాహసించడం లేదన్నారు. మెగా కృష్ణారెడ్డి కి ఇచ్చినటువంటి ప్రాజెక్టులలో జరిగిన అవినీతి ఒకటి ఆరు స్కీములు అమలు చేయడానికి సరిపోతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఆరు గ్యారెంటీ స్కీం వల్ల రాష్ట్రంలోని అన్ని వర్గాల వారు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతాయని, పెరిగిన ధరలకు అనుకూలంగా సామాన్య ప్రజలు ఎ లాంటి ఇబ్బందులు లేకుండా జీవించాలనే కాంగ్రెస్ పార్టీ ఈ పథకాలు ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు. కొంతమంది మంత్రులు ఈ పథకాలను ఎద్దేవా చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఈ పథకాలు అమలు చేసి వారి విమర్శలను తిప్పి కొడతామన్నారు.

రాష్ట్రంలో పెరుగుతున్న అరాచకాలు.

రాష్ట్రంలో అరాచకాలు ఎక్కువ పెరిగిపోతుందని ముఖ్యంగా మహిళలపై అత్యాచారాలు ఎక్కువైనని ప్రభుత్వము దీని అరికట్టడంలో విఫ్లమైందని అని ఆరోపణ చేశారు. మహిళలు వేధింపులకు, అరాచకాలకు, అత్యాచారాలకు గురవుతుంటే ప్రభుత్వము ఉదాసీనంగా వ్యవహరిస్తుంది తప్ప వాటిని చట్టాలు కఠినంగా అమలు చేయడంలో విఫలమైందన్నారు. మహిళలపై ఎలాంటి అరాచకాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు నేరస్తులను వెనుక వేసుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. ఒక మహిళ న్యాయవాదిని నడిరోడ్డుపై హత్య చేస్తే ఇంతవరకు ప్రభుత్వము దోషులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోలేదన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం అనేక అక్రమాలకు పాల్పడి రాష్ట్రాన్ని అప్పుల కూపిల్లోకి తీసుకుపోయిందని ఆర్థికంగా దేశంలోనే ఉన్నతంగా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల్లో మొదటి స్థానానికి చేర్చిన ఘనత టిఆర్ఎస్ పార్టీ దేనిని ఆయన ఎద్దేవా చేశారు.

**కాంటాక్ట్ ఉద్యోగస్తుల ను క్రమబద్ధీకరణ చేయాలి...**

రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న కాంటాక్ట్ ఉద్యోగముందులని క్రమబద్ధీకరణ చేసి వారి జీవితంలో వెలుగు నింపాలని ప్రభుత్వాన్ని శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. 20 రోజులుగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగస్తులతో పాటు అంగన్వాడి ఉద్యోగస్తులు తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని సమ్మె చేస్తున్నారని ప్రభుత్వము అధికారులోకి రాగానే రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగస్తులు లేకుండా చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి తమ హామీని నిలబెట్టుకోవడంలో విఫలమైందని ఆయన అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయలేని వారు న్యాయంగా డిమాండ్ చేస్తున్నారని అది అమలు చేయకపోగా వారిని ఇబ్బందులు గురి చేయడం సరైనది కాదన్నారు. పెరుగుతున్న అవకాశాల దృష్ట్యు ఉద్యోగస్తులు చాలీచాలని జీతాలతో ఇబ్బందులు గురవుతున్నానని వారిని క్రమబద్ధీకరించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రాగానే కాంటాక్ట్ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను తాము పరిష్కరించడానికి ప్రయత్నిస్తామన్నారు. విలేకరుల సమావేశంలో కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య, సర్పంచ్ రఘువీర్, ఎంపీటీసీ రవీందర్ రావు, తిరుపతి గౌడ్, సాగర్ రావు, మాజీ ఎంపీపీ నరసయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిజెపి నుండి బిఆర్ఎస్‌లో చేరిక



**నెక్కొండ, సెప్టెంబర్ 20, మనం న్యూస్ :** నెక్కొండ మండలం రెడ్లవాడ (మహబూబ్ నాయక్ తండా) నుండి కాంగ్రెస్, భాజపా కి చెందిన 15 కుటుంబాలు జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. అజ్మీరా వెంకన్న, ఈదుల యాకయ్య, గొలుసు అనిల్, అజ్మీరా వెంకన్న, అజ్మీరా మంగ్లీ, భూక్యా నంద్య, వాగ్య, రవి, రంగమ్మ, సుమన్, ఈరమ్మ, మంగ్య లను మండల, స్థానిక నాయకులు పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంగని సూరయ్య ( మండల పార్టీ ప్రెసిడెంట్), జాటోత్ రమేష్ (ఎంపీపీ), సంపత్ రావు (పాక్స్ చైర్మన్), శ్రీలత ప్రసాద్ (సర్పంచ్), అవుల శ్రీనివాస్ (మండల పార్టీ ఉపాధ్యక్షుడు యూత్ వింగ్), బర్ల వీరభద్రం, బద్రు నాయక్, మేకల వెంకట నారాయణ, గొలుసు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరిక



**నర్సంపేట రూరల్, సెప్టెంబర్ 20, మనం న్యూస్ :** బంధంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు బుధవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. జన్ను రాంచద్రయ్య, జన్ను నర్సయ్య, అర్శం శ్రీకాంత్, కోత్తూరి మధు, కొత్తూరి స్వామి, కొత్తూరు సందీప్, కలకోటి సుజాత లను పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేసిన మండల, స్థానిక నాయకులు, ఇతర ప్రజా ప్రతినిధులు.

## బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం సహాయం అందించిన ఉప సర్పంచ్ కుసుమ సతీశ్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 20, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండలం బొజేరువు గ్రామానికి చెందిన నాంపల్లి యాదగిరి అనారోగ్యంతో బాధ పడుతూ మరణించగా వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు 50 కేజీల బియ్యాన్ని ఉప సర్పంచ్ కుసుమ సతీశ్ అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అద్యక్షులు భిక్షపతి, నాయకులు బండి ఆగయ్య, రాధారపు మల్లయ్య, నూకల సారయ్య, రవి, పెద్ద సారయ్య, రమేష్, బండేబోయిన రాజు, యాకంబరం, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు..

# వాలంటీర్ల ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ మిషన్ ఇండియన్ స్వచ్ఛతా లీగ్







**కాజీపేట, సెప్టెంబర్ 19, మనం న్యూస్ :** హన్మకొండ జిల్లా మడికొండలోని మెట్టు గుట్టలో కిట్స్ వరంగల్ న్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ మిషన్ ఇండియన్ స్వచ్ఛతా లీగ్ విజయవంతంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు), 17/09/2023 న మెట్టు గుట్టలో స్వచ్ఛ భారత్ మిషన్ యొక్క ఇండియన్ స్వచ్ఛతా లీగ్ క్యాంపెయిన్‌లో భాగంగా ఉత్సాహంతో పరిశుభ్రత, అవగాహన స్వచ్ఛత పై పౌర ప్రచారం చేయడం జరిగింది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. జిడబ్ల్యూఎంసీ మేయర్ గుండు సుధారాణి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, కార్యక్రమంలో భాగంగా ఫ్లాష్ మాబ్, క్లీన్ అండ్ గ్రీన్, బ్యానర్లతో ర్యాలీలు, వాల్ పెయింటింగ్స్ వంటి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. జిడబ్ల్యూఎంసీ మేయర్ గుండు సుధారాణి ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, 40 మంది ఎన్ఎస్-ఎస్ కిట్స్ వరంగల్ బృందం మెట్టు గుట్ట వాసుల కృషిని అభినందించారు. పరిశుభ్రమైన మరింత అవగాహనతో కూడిన భవిష్యత్తు కోసం వారి సాధన, స్వచ్ఛ భారత్ మిషన్ కింద కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టిన ఇండియన్ స్వచ్ఛతా లీగ్, భారతదేశంలోని నగరాలు, పట్టణాలను వివిధ పరిశుభ్రత, అవగాహన పారామితులలో పోటీ పడేలా ప్రోత్సహించడం, రాణించడం లక్ష్యంగా పెట్టుకుంది. వ్యర్థాలను వేరు చేయడం, చెత్తను సక్రమంగా పారవేయడం, బహిరంగ ప్రదేశాలను సక్రమంగా నిర్వహించడం వంటి వాటి ప్రాముఖ్యతను ఈ కార్యక్రమం నొక్కి చెప్పింది. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్యసభ ఎంపి., కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి నారాయణ రెడ్డి, అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, అధ్యాపకులు, సిబ్బందిని ఇట్టి స్వచ్ఛత ప్రోగ్రాం ను కిట్స్ వరంగల్ ఎన్ఎస్ఎస్ సాంకేతిక విద్యార్థులు నిర్వహించినందుకు అభినందించారు. ఈ కార్యక్రమం గురించి జిడబ్ల్యూఎంసీ కోఆర్డినేటర్ గౌతమి మాట్లాడుతూ "భారతీయ స్వచ్ఛతా లీగ్ క్యాంపెయిన్‌లో మా భాగస్వామ్యం పరిశుభ్రమైన, మరింత అవగాహన కలిగిన సమాజాన్ని నిర్మించాలని మా నిబద్ధతకు నిదర్శనం. ఈ శక్తివంతమైన కళాఖండాలు పరిశుభ్రత, పౌర బాధ్యత పట్ల సంఘం యొక్క నిబద్ధతకు శాశ్వతమైన రిమైండర్‌గా ఉపయోగపడతాయని భావిస్తున్నారు. మెట్టు గుట్ట యువత ఆ తర్వాత జరిగిన క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా సతీష్ చంద్ర, కో-ప్రోగ్రామ్ ఆఫీసర్ కె సంతోష్ భార్గవి కూడా ఈవెంట్‌ను నిర్వహించడంలో, సమన్వయం చేయడంలో కీలక పాత్రలు పోషించారు. రోజంతా ఐక్యతా స్ఫూర్తితో, బాధ్యత పంచుకున్నారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరికలు



**నెక్కొండ, సెప్టెంబర్ 20, మనం న్యూస్ :** నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నుండి 15 కుటుంబాలు బుధవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. బోల్ల రాజు యాదవ్, ఉప్పు నూతల రాజు, బోడ విజేందర్, పఠాన్ రిజ్వాన్, సట్ల ప్రేమ్, ముత్యాల పెద్ద నర్సయ్య, ముత్యాల ఎల్లయ్య, ముత్యాల చిన్న నర్సయ్య, ముత్యాల భాస్కర్, నార్లాపురం అనిల్, నార్లాపురం అశోక్, బొల్ల అనుమంతు, ఎండి మోహినుద్దిన్, ఎండి సాహెబ్ అలీ లను మండల పార్టీ అధ్యక్షుడు ఎంపీపీ సంగాని సూరయ్య, జాటోత్ రమేష్, స్థానిక సర్పంచ్ బొంపెల్లి రాజు, నాయకులు పఠాన్ కరీం, మెరుగు రజిత కుమార్ తదతరులు పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామం నుండి రాకం ఉపేందర్, రాకం ఏకాంతం ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

## అంతర్ రాష్ట్ర దొంగ పై పీడీ యాక్ట్



**కాజీపేట, సెప్టెంబర్ 20, మనం న్యూస్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చోరీలకు పాల్పడిన అంతర్ రాష్ట్ర దొంగపై వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ పిడియాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. మడికొండ సిఐ వేణు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కడప జిల్లాకు చెందిన అంటగిరి రాజు అలియాస్ నాగరాజ్ కు వరంగల్ పోలీస్ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వులను బుధవారం చర్లపల్లి కారాగారంలో అందజేశామని పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు ఈ సంవత్సరం మార్చ్ మాసంలో తాళం వేసి వున్న చోరీలకు పాల్పాడటం నిందితుడిని మడికొండ పోలీసులు గత నెల పదవ తేదీన అరెస్ట్ చేసి సుమారు ఏడు లక్షల విలువ గల 103 గ్రాముల బంగారు, 824 గ్రాముల వెండి ఆభరణాలు, 19 వేల నగదును పోలీసులు స్వాదీనం చేసుకున్నామని అయన తెలిపారు.

### అవార్డుకు ఎంపికైన

## సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 20, మనం న్యూస్ :** ఎస్ఆర్ఎఫ్ ఒలింపియిడ్ 20 వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వేంధావులను సత్కరించాలనే గొప్ప సంకల్పంతో ఈ సంవత్సరపు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ వారు ఈ సంవత్సరపు సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డుకు సిద్ధార్థ విద్యా సంస్థల అధినేత కంది గోపాల్ రెడ్డి ఎంపికైనట్లు, కాగా బుధవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ అవార్డును ఈ నెల 24 వ తారీఖున ఖమ్మం జిల్లాలో నిర్వహించే అభినందన సభలో మంత్రి పువ్వాడ అజయ్, జిల్లా కలెక్టర్, ముఖ్య అతిథుల సమక్షంలో ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిద్ధార్థ ఉపాధ్యాయులతో పాటు పలువురు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల కరస్పాండెంట్ గోపాల్ రెడ్డి కి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అండం కరుణాకర్ రెడ్డి, జక్కుల జగదీశ్వరోత్తం రమేష్, వేణు, కృష్ణమోహన్, అల్లంరవి, జె కవిత, ముదురు పద్మ, రోజా, కవిత, లావణ్య, రజిత, స్రవంతి, సునీత, రోజా రాణి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారంలో ముందుండాలి

### -డిసిపి సీతారాం

**నర్మెట్ట, సెప్టెంబర్ 20, మనం న్యూస్ :** సమస్యల పరిష్కారం కోరుతూ స్టేషన్ కు వచ్చే వారికి అందుబాటులో ఉంటూ సత్వర పరిష్కారాన్ని చూపాలని డిసిపి సీతారాం అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ను బుధావారం ఆకస్మిక తనిఖీ నిర్వహించిన అయన స్టేషన్ పరిసరాలను, రికార్డులను పరిశీలించి పరిశీలించి సీఐ నాగబాబు, ఎస్ఐ గైకాడి అనిల్ కుమార్ కు పలు సూచనలు చేశారు. గణేష్ నవరాత్రోత్సవాలలో ఎలాంటి అవాంచనీయ సంఘనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం సిబ్బందిచే గౌరవ వందనం స్వీకరించారు.

## ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగ కలిసిన ఎమ్మెల్యే అరూరి



**భీమారం, సెప్టెంబర్ 20, మనం న్యూస్ :** లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత ను బిఅర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆరురి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ నాయకత్వన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దీక్ష, ఎందరో మహిళామణుల పోరాటం వల్లనే నేడు లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశ పెట్టారని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కవిత 47 పార్టీలను ఐక్యం చేశారని, మార్చి 10 న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన దీక్ష చేపట్టారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. దేశంలో మహిళా బిల్లు అంశం చర్చకు తీసుకొచ్చిన ఘనత కచ్చితంగా కవితకే దక్కుతుందని అన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి వలసలు



**నర్సంపేట రూరల్, సెప్టెంబర్ 20, మనం న్యూస్ :** కన్నారావుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నుండి పలు కుటుంబాలు బుధవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. సనుప పెద్ద వీరస్వామి, వేముల వెంకటరెడ్డి, పల్నాటి వేణు, అషాఢ్ దిలీఫ్, గైని రాజనంద బాబు, కసిడి రమేష్ లను మండల పార్టీ కన్వీనర్ ఉడుగుల ప్రవీణ్, స్థానిక సర్పంచ్ తంగెళ్ళ నిర్మల రవీందర్ రెడ్డి, నాయకులు మామిడిశెట్టి రవి, కృష్ణా రెడ్డి, రాజు గౌడ్ పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మట్టి వినాయకులను కాలనీ వాసులకు అందజేసిన ముత్తా రెడ్డి





### -కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ డి ప్రభాకరా చారి

**హనుమకొండ, సెప్టెంబర్ 19, మనం న్యూస్ :** కాకతీయ కాలనీ, కాకతీయ యూనవర్సిటీ ఏరియా లో వినాయక చవితి ప్రారంభోత్సవ కార్యక్రమం విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది. దీనిలో భాగంగా ఈ కార్యక్రమంలో 60 సంవత్సరాల పాటు వివిధ రకాల పంటల సాగు చేసిన ఆదర్శ రైతు బొక్క ముత్తా రెడ్డి మట్టి వినాయక విగ్రహము లను కాలనీ ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు మాట్లాడుతూ మనం మన స్వార్థ ప్రయోజనాల కోసం పర్యావరణ కాలుష్యమును ప్రోత్సహించ కూడదు, మన భవిష్యత్ తరాల కోసం మనసు పెట్టి పర్యావరణమును కాపాడుకోవాలి అని సగర్వంగా తెలిపారు. ఇట్టి మట్టి వినాయక విగ్రహాలను జిడబ్ల్యూఎంసీ వారు మేయర్ ఆధ్వర్యంలో ఉచితంగా కాకతీయ కాలనీ కి అందచేశారు. నిర్మాణాత్మక ఆలోచన సరళిని ఆచరణలో పెడితే అది నవ సమాజ నిర్మాణానికి భూమిక గా నిలుస్తుందని అన్నారు. ఈ మట్టి వినాయక విగ్రహ పంపిణీ కార్యక్రమంలో కాకతీయ కాలనీ సొసైటీ ఎక్జిక్యూటివ్ మెంబర్లు బి సంజీవ రెడ్డి, కోతి శ్రీనివాస్, డా డి ప్రభాకరా చారి, బి శ్రీనివాస్, సిహెచ్ తిరుపతి, ఇ ఆగయ్య, వెంకట రెడ్డి, లక్ష్మినారాయణ, పి సుధీర్ రెడ్డి, వి రంజిత్, సిహెచ్ సాయి తేజ, ఎస్ సురేష్, గణేష్, ప్రదీప్, రామ్ చరణ్, యువకులు, మహిళలు, విద్యార్థిని విద్యార్థులు 100 మందికి పైగా పాల్గొని విజయవంతం చేసారు. వరంగల్ నగర ప్రజలకు కాకతీయ కాలనీ సొసైటీ తరపున అభినందన మందారమాలతో వినాకచవితి నవరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ ఎన్నిక

### -మహాధర్నాకు గీతాకార్మికులు వేలాదిగా తరలిరండి
### -కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్



**ఎలుకతుర్తి, సెప్టెంబర్ 20, మనం న్యూస్ :** కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 22 న నిర్వహించే మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, వేలాదిగా గీత కార్మికులు, గౌడ బంధువులు తరలిరావాలని కల్లుగీత కార్మిక సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం ఎల్కతుర్తి మండలంలో పెరుమాండ్ల లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు హాజరయి వారు మాట్లాడుతూ కల్లుగీత కార్మిక సమస్యల సాధన కొరకు సెప్టెంబర్ 22 న ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందని, హక్కుల సాధన కొరకు గీత కార్మికులు, గౌడ బంధువులు అందరూ తరలి వచ్చి ప్రభుత్వానికి గీత కార్మికుల సత్తా చూపాలని వారు కోరారు. అనంతరం ఎల్కతుర్తి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీలో మండల అధ్యక్షుడిగా జనగాని లక్ష్మీనారాయణ గౌడ్ (ఎల్కతుర్తి), కార్యదర్శిగా పంజాల చెరారి గౌడ్, (జగన్నాథ్ పూర్) గౌరవ అధ్యక్షుడిగా సట్ల మల్లయ్య గౌడ్ (సూరారం), గౌరవ సలహాదారులుగా పెరమాండ్ల లక్ష్మణ్ గౌడ్ (పెంచికలపేట), గొడిశాల సుమన్ గౌడ్ (ఎల్కతుర్తి), ఉపాధ్యక్షులుగా కెక్కెర్ల రాజు గౌడ్ (జిల్గల), మండపోచయ్య గౌడ్ (వీరనారాయణపురం), సహాయ కార్యదర్శిలుగా చిర్ర చక్రపాణి గౌడ్ (వల్బాపూర్), వడ్లకొండ వెంకన్న గౌడ్ (తిమ్మాపూర్) లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ శక్తివంచన లేకుండా గీతా కార్మిక సంక్షేమం కొరకు కృషి చేస్తామని తెలియజేశారు. అనంతరం గీతా కార్మిక సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు, గీతా కార్మికులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల అధ్యక్షుడు మార్క అశోక్ గౌడ్, ఉపాధ్యక్షుడు పులి సాంబయ్య గౌడ్ స్థానిక మండల గీతా కార్మికులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పి ధరకే ఎరువులను విక్రయించాలి

### -వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య
### -ఖిలా వరంగల్ ఫెర్టిలైజర్ షాప్, సొసైటీ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్





**వరంగల్, సెప్టెంబర్ 20, మనం న్యూస్ :** ఎంఆర్‌పి ధరకే ఎరువులను విక్రయించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం ఖిలా వరంగల్ లోని ఫెర్టిలైజర్ షాప్, వ్యవసాయ సొసైటీ లను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి దుకాణంలో అందుబాటులో ఉన్న ఎరువులు, రైతులకు విక్రయిస్తున్న తీరు, రిజిస్టర్ల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎరువులు, క్రిమి సంహరక మందులు ఖచ్చితంగా ఈ పాస్ ద్వారానే విక్రయించాలని, ఎంఆర్‌పి ధరకే ఎరువులను విక్రయించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయల్, ఏఓ లు విజ్ఞాన్, కృష్ణారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కేడెల జనార్దన్ తదితరులు ఉన్నారు.

# లేబర్ కార్డు దరఖాస్తు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్





**వరంగల్, సెప్టెంబర్ 20, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 37 వ డివిజన్ తూర్పుకోట పోచమ్మ దేవాలయ సమీపంలో లేబర్ కార్డు ఎన్‌రోల్‌మెంట్ కేంద్రాన్ని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా 37 వ డివిజన్ లో గడపగడపకు తిరుగుతున్న సందర్భంలో చాలామంది ప్రజలు లేబర్ కార్డుకు సంబంధించిన సమస్యలను తన దృష్టికి తీసుకొని వచ్చారని దానిలో కొందరు కార్డు గడువు పూర్తయిన వారు, మరికొందరు అప్లై చేసుకోని వారు ఉన్నారని వారందరి సమస్య పరిష్కారం కోసము బుధవారం ఖిలా వరంగల్ లో ఈ లేబర్ కార్డు దరఖాస్తు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలకు ఏ అవసరం ఉంటే అవసరం అనుగుణంగానే తాను పనిచేస్తానని ఎమ్మెల్యే అన్నారు. గతంలో సైతం తాను గుడిసెవాసుల కోసం పట్టాలు ఇప్పించడమే ధ్యేయంగా దరఖాస్తు కేంద్రాన్ని ఏర్పాటు చేసి వారి దరఖాస్తుకు అయ్యే మొత్తాన్ని తన వ్యక్తిగతంగా భరించానని నిరుపేద కుటుంబం నుండి వచ్చిన తనకి నిరుపేదల కష్టాలు తెలుసని అందుకే వారికి లబ్ధి చేకూరాలని దృఢ సంకల్పంతో ఈ దరఖాస్తు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని దరఖాస్తుకు అయ్యే ఖర్చును మొత్తము తానే బరిస్తానని ఎవ్వరు ఒక్క రూపాయి కట్టాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే అన్నారు. లేబర్ కార్డు ఉన్నవారికి వివాహం జరిగిన, ప్రసూతి, ప్రమాదవశాత్తు గాయాలైన, ప్రమాదవశాత్తు మరణించిన, అంగవైకల్యం కలిగిన, స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్, భవన నిర్మాణ కార్మికులకు ఇలా ఎంతో మందికి ఎన్నో సదుపాయాలతో లేబర్ కార్డు ద్వారా లబ్ధి పొందవచ్చునని ఈ సందర్భంగా ప్రజలందరూ ఈ దరఖాస్తు కేంద్రాన్ని ఉపయోగించుకొని తమ లేబర్ కార్డు పొందాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులు, డివిజన్ నాయకులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, దేవాలయ చైర్మన్లు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# స్వానిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**-నగర మేయర్ గుండు సుధారాణి**

**-తొలి విడత కింద రూ.10 వేల ఋణ సౌకర్యం**



**జిడబ్ల్యూఎంసీ, సెప్టెంబర్ 20, మనం న్యూస్ :** బల్దియా పరిధి లోని పెయింటర్లు, మేస్త్రి లు, ప్లంబర్లు, ఎలక్ట్రిషన్లు స్వానిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో మెప్మా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మెప్మా తరపున గతంలో వీధి వ్యాపారులకు ఋణ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని, అదేవిధంగా ప్రస్తుతం ప్లంబర్లు, మేస్త్రీలు, పేయింటర్లు, ఎలక్ట్రీషియన్ల కు ఋణ సౌకర్యాన్ని వర్తింపజేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా తొలి విడత కింద రూ 10 వేల ఋణం అందజేయడం జరుగుతుందని, ఇట్టి ఋణాన్ని పొందడానికి ఆధార్ కార్డు, ఎన్నికల గుర్తింపు కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, పని చేసే ప్రాంతంలో గుర్తింపు కార్డు, పని చేసేటపుడు తీసుకున్న ఫోటో లతో బల్దియా ప్రధాన కార్యాలయ లోగల మెప్మా కార్యాలయం లో దరఖాస్తు ఫారం పొంది అట్టి ఫారం తోపాటు సూచించిన ధృవ పత్రాల జీరాక్స్ ప్రతులను జతచేసి అందజేయాలని, సమర్పించిన దరఖాస్తులు క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి ధృవీకరణ జరిపిన పిదప అన్ని ధృవ పత్రాలు సవ్యంగా ఉంటే ఋణం అందజేత తోపాటు వీధి వ్యాపారులకు అందజేసిన విధంగా గుర్తింపు కార్డ్ లు అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, టిపిఆర్ఓ రాజేష్ కుమార్ గౌడ్, టీఎంసీ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ మండపాల్లో చోరీలకు పాల్పడుతున్న దొంగ అరెస్టు



**వరంగల్, సెప్టెంబర్ 20, మనం న్యూస్ :** వివాహలు జరిగే మండపాల్లో వధువు, వరుడికి ఏర్పాటు చేసిన గదుల్లో వున్న బ్యాగుల్లో బంగారు అభరణాలు, డబ్బు చోరీలకు పాల్పడిన నిందితుడి సిసిఎస్, కేయూసి, సుబేదారి పోలీసులు సంయుక్తంగా కల్సి అరెస్టు చేసారు. నిందితుడి నుండి రెండు లక్షల పదివేల రూపాయల విలువగల ఇరువై గ్రాముల బంగారు, 58 గ్రాముల వెండి ఆభరణాలతో పాటు, పదమూడు వేల రూపాయల నగదు, ఒక సెల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ అరెస్టు సంబంధించి సిసిఎస్ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్ వివరాలను వెల్లడిస్తూ వరంగల్ పట్టణం కరీమాబాద్ ప్రాంతానికి వెల్దంది గౌరి శంకర్ (44) రోజు కూలీగా పనిచేస్తూనే వచ్చిన డబ్బులతో మద్యం సేవిస్తూ జల్సాలకు అలవాటు పడ్డాడు. తన జల్సాలకు అవసరమైన డబ్బును సులువుగా సంపాదించడం కోసం నిందితుడు చోరీ మార్గాన్ని ఎన్నుకున్నాడు. ఇందులో భాగంగా నిందితుడు చోరీలు చేసేందుకు వివాహాలు జరిగే కళ్యాణ మండపాలను ఎన్నుకున్నాడు. ముందుగా నిందితుడు కళ్యాణ మండపానికి అతిథిగా హాజరయి పరిచయస్తుడిగా అందరితో పలకరిస్తూ అదును చూసి వధువు, వరుడు బసచేసే గదుల్లోకి చొరబడి అందులో వున్న పెండ్లికి సంబంధించిన వ్యక్తుల బ్యాగుల్లో వున్న బంగారు అభరణాలు, డబ్బు చోరీ చేసేవాడు. ఈ తరహాలో నిందితుడు గత మార్చ్ మూడవ తేదీన కేయూ పోలీస్ స్టేషన్ పరిధిలో, ఈ నెల 3 వ తారీఖున సుబేదారిలో పోలీస్ స్టేషన్ పరిధిలోని కళ్యాణ మండపాల్లో చోరీకి పాల్పడ్డాడు.క్రైమ్ పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఈ చోరీలపై దర్యాప్తు చేపట్టిన అధికారులు ప్రస్తుతం పోలీసుల వద్ద వున్న పరిజ్ఞానాన్ని వినియోగించుకొని నిందితుడిని గుర్తించిన పోలీసులు నిందితుడుని కేయూసి జంక్షన్ వద్ద అదుపులోకి తీసుకోని విచారించగా నిందితుడు పాల్పడిన దొంగతనాలను అంగీకరించాడు. నిందితుడిని పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన సిసిఎస్ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్, కేయూసి ఎస్ఐ విజయ్ కుమార్, సిసిఎస్ ఎస్ఐ యాదగిరి, ఏఏఓ సల్మాన్ పాషా, ఎఎస్ఐ గోపాల్ రెడ్డి, హెడాకానిస్టేబుళ్ళు రోషన్ అలీ, జంపయ్య, కానిస్టేబుళ్ళు శ్రీకాంత్ నజీర్, చంద్రశేకర్, శ్రీనివాస్, సదానందం, ఐటీ కోర్ సిబ్బంది నగేష్, ప్రవీణ్ ను పోలీస్ కమిషనర్ ఎవి రంగనాథ్ అభినందించారు.

## ఆల్ ఇండియా పోలీస్ బ్యాడ్మెంటన్ పోటీలకు ఎంపికైన పోలీస్ అధికారులు



**వరంగల్, సెప్టెంబర్ 20, మనం న్యూస్ :** వరంగల్ పోలీస్ కమిషనర్లో విధులు నిర్వహిస్తున్న అదనపు డిసిపి సంజీవ్ తోపాటు స్పెషల్ బ్రాంచ్ ఎసిపి ఎం జితేందర్ రెడ్డి త్వరలో జరగబోయే ఆల్ ఇండియా పోలీస్ బ్యాడ్మెంన్ పోటీలకు అర్హత సాధించారు. ఇటీవల హైదరాబాద్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోలీస్ బ్యాడ్మెంటన్ క్రీడల్లో అదనపు డిసిపి సంజీవ్, ఏసిపి జితేందర్ రెడ్డి యాబై సంవత్సరాల డబుల్స్ విభాగంలో ఫైనల్స్ లో విజయం సాధించి ఆల్ ఇండియా పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా ఇరువురు పోలీసు అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ బుధవారం అభినందించడంతో పాటు రాబోవు అలిండియా పోటీల్లో విజయం సాధించాలని ఆల్ ది బెస్ట్ తెలియజేసారు.

## మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టండి

**-వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్**



**వరంగల్, సెప్టెంబర్ 20, మనం న్యూస్ :** పోలీస్ శిక్షణ కేంద్రంలో అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాట్లపై అధికారులు దృష్టి సరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. త్వరలో ప్రారంభంకానున్న నూతన స్టైఫండరీ పోలీస్ కానిస్టేబుల్ శిక్షణ దృష్యా మడికొండ లోని సిటి పోలీస్ శిక్షణ కేంద్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం సందర్శించ్చారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ బ్యారేక్ లు, తరగతి గదులు, భోజనశాల, మరుగుదొడ్లు, పరేడ్ మైదాన్ని పరిశీలించారు. శిక్షణ కేంద్రంలో అవసరమైన చోట యుద్ధ ప్రాటిపదికపై మరమ్మత్తులను చేపట్టడంతో శిక్షణా కేంద్రాన్ని ఆహ్లాదకరంగా రూపొందించాలని అలాగే నూతన ట్రైనీ కానిస్టేబుల్ లకు శిక్షణ అందించేందుకు అవసరమైన అవసరమైన నైపుణ్యం కలిగిన శిక్షకులను ఈ కేంద్రాల్లో నియమించాలని పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ ప్రశ్నలలో శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ రాగ్య నాయక్ ఆర్ఐ ఉదయ భాస్కర్ ఇన్స్పెక్టర్ రవికుమార్, డిఈ దేవేందర్, మడికొండ ఎస్ఐ రాజబాబు తోపాటు ఇతర శిక్షణ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

